09-05-2025
శుక్రవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత

# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 225 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



# ఎస్400.. మన దేశ భరోసా..!



సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, కవ్వింపు చర్యలు సర్వసాధారణమైన భారత్‌పాకిస్తాన్ సంబంధాలలో, రక్షణ వ్యవస్థల పాత్ర అత్యంత కీలకం. ఏ క్షణంలోనైనా పరిస్థితులు మారి, సంఘర్షణ తలెత్తవచ్చనే భయం ఎప్పుడూ ఉంటుంది. ఇలాంటి సున్నితమైన నేపథ్యంలో, భారతదేశ రక్షణ కవచంగా నిలుస్తున్న ఒక అద్భుతమైన వ్యవస్థ గురించి మనం చర్చించుకోవాలి అదే రష్యా నుండి భారత్ సముపార్జించిన ఎస్400 'ట్రయంఫ్' వాయు రక్షణ వ్యవస్థ. ఇది కేవలం ఒక ఆయుధం కాదు, శత్రు దేశాల పాలిట సింహస్వప్నం, భారతదేశ గగనతలానికి తిరుగులేని భద్రతా వలయం. ఎస్400 అంటే ఏమిటి? ఎస్400 ట్రయంఫ్ అనేది రష్యా రూపొందించిన అత్యంత ఆధునిక, మొబైల్ లాంగ్‌రేంజ్ సర్ఫేస్‌టుఎయిర్ మిస్సైల్ (SAM) వ్యవస్థ. ఇది అంతకుముందున్న ఎస్ 300 వ్యవస్థకు మరింత ఆధునీకరించిన రూపం. దీని ప్రధాన ఉద్దేశ్యం శత్రు విమానాలు, గూఢచర్య విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ క్షిపణులు, బాలిస్టిక్ క్షిపణులను వాటి లక్ష్యాలను చేరకముందే గగనతలంలోనే అడ్డుకుని నాశనం చేయడం.

...మిగతాది 2 లో




# ఆపరేషన్ సింధూర్... ఇంకా ఉంది

- కేంద్రానికి ఆల్ పార్టీ మద్దతు

**జయభేరి, న్యూఢిల్లీ, మే 8:**

పాకిస్తాన్‌పై 'ఆపరేషన్ సింధూర్' ఇప్పటికీ కొనసాగుతోందని, సరిహద్దు వద్ద పరిస్థితి వేగంగా మారుతోందని.. పొరుగు దేశంతో కొనసాగుతున్న వివాదం గురించి రాజకీయ పార్టీలకు కేంద్రం తెలిపింది. ఆపరేషన్ సింధూర్, భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తలపై ఢిల్లీలో గురువారం జరిగిన అఖిలపక్ష సమావేశం ముగిసింది. పార్లమెంట్ అనెక్స్ భవనంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నేతృత్వంలో ఈ అఖిలపక్ష సమావేశం జరిగింది.. ఆపరేషన్ సిందూర్ విజయాన్ని కేంద్ర ప్రభుత్వం అఖిలపక్షానికి వివరించింది. ప్రభుత్వం తరపున అఖిలపక్ష సమావేశానికి రాజ్ నాథ్ సింగ్ తోపాటు అమిత్ షా, జేపీ నడ్డా, కిరణ్ రిజుజు హాజరయ్యారు. అఖిలపక్ష సమావేశంలో మల్లికార్జున ఖర్గే,

...మిగతాది 2 లో


# హైడ్రా అంటే కొందరికి మంట



- హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదు.. ఆక్రణదారులను అడ్డుకోవడానికే..
- హైదరాబాద్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్, మే 08 :**

హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా (HYDRA) పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు.



# దేశ భద్రతే తమకు ముఖ్యమని, దాడులకు ప్రతిదాడులు తప్పవు

- పాకిస్థాన్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరిక

**జయభేరి, న్యూ డిల్లీ, మే 8 :**

పాకిస్థాన్‌కు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరో వార్నింగ్ ఇచ్చారు. దేశ భద్రతే తమకు ముఖ్యమని, దాడులకు ప్రతిదాడులు తప్పవని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని.. మరిన్ని సైనిక దాడులకు సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.పిఒకెలో ఉగ్రవాదులను వేటాడుతున్నామని.. రెచ్చగొడితే..చూస్తూ ఊరుకోమని.. దాడులు చేసేందుకు భారత సైన్యం పూర్తిగా సిద్ధంగా ఉందని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. తాము ఎల్లప్పుడూ చాలా సంయమనంతో

...మిగతాది 2 లో

# జగన్ ప్రభుత్వంలోనే జరిగిన భారీ లిక్కర్ స్కామ్



- ఎమ్మెల్యే జగన్ కి సవాల్ విసిరిన ఎంపి కేశినేని శివనాథ్
- రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ పై 24 గంటల్లో జగన్ సిబిఐ ఎంక్వైయిరీ కోరాలని డిమాండ్
- లిక్కర్ స్కామ్ పై సిబిఐ ఎంక్వైయిరీ కోరుతూ లేఖ రాసిన ఎంపి కేశినేని శివనాథ్
- లిక్కర్ స్కామ్ ని డైవర్ట్ చేయటానికి జగన్ అండ్ బ్యాచ్ హైదరాబాద్ లో ప్రణాళికలు
- గత ఆరేళ్లుగా విజయవాడ ఎంపిగా చేసిన ఓ వ్యక్తి జగన్ దగ్గర పాలేరుగా చేరాడు
- జగన్ ఆలోచనలను అమలు చేస్తున్న పాలేరు
- దుబాయ్, అమెరికాలో రెండు కం పెనీల ద్వారా డబ్బు తరలించినట్లువచ్చిన వార్తల్ని నిగ్గు తేల్చాలి

**జయభేరి, విజయవాడ :**

జగన్ పాలనలో జరిగిన రూ.3,600 కోట్ల లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు జగన్ తో పాటు అక్కడ చేరిన విజయవాడ పాలేరు కలిసి అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆరోపించారు.. అంతే కాదు పది రోజుల క్రితం హైదరాబాద్ లో జగన్ పాలేరు తో పాటు మరో నలుగురు కలిసి డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు,

...మిగతాది 2 లో


# మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం



- పదవ తేదీ సాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా ప్రారంభం

**జయభేరి, హైదరాబాద్, మే 08 :**

మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి సమయం దగ్గర పడింది. పదవ తేదీసాయంత్రం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు అధికారికంగా మొదలవుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఎయిర్ పోర్టుతో సహా హైదరాబాద్ నగరాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోంది.



# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలి

- రాష్టంలోని దేశద్రోహ భావజాలాన్ని బయటపెట్టుకుంటున్నకొందరు అర్బన్ నక్సలైట్లు
- శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత వ్యాఖ్యలను హేయనీయం
- లేకుంటే రాష్ట ప్రభుత్వం కూడా ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుందని భావించాల్సి వస్తుంది
- బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**జయభేరి, హైదరాబాద్, మే 8 :**

యావత్ భారతావని ఆపరేషన్ సింధూర్ ను అభినందిస్తుంటే రాష్ట్రంలోని కొందరు అర్బన్ నక్సలైట్లు దేశద్రోహ భావజాలాన్ని బయటపెట్టుకుంటున్నారని బిజెపి

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## హైడ్రా అంటే కొందరికి మంట

కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు.మన పూర్వీకులు ఇచ్చిన చెరువులను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు.

## దేశ భద్రతే తమకు ముఖ్యమని..

బాధ్యతాయుతంగా వ్యవహరించామని... చర్చల ద్వారా సమస్యల పరిష్కారాన్ని తాము నమ్ముతామని, కానీ.. తమ సహనాన్ని పరీక్షించవద్దని.. అలా చేయడానికి ప్రయత్నిస్తే, వారు ఆపరేషన్ సిందూర్ లాంటి బలమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సిందేనని వార్నింగ్ ఇచ్చారు.కాగా, ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా ఇస్లామాబాద్.. భారతదేశంలోని 15 సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్రయత్నించింది. దీంతో గురువారం భారత ఆర్మీ.. పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాలలో వైమానిక రక్షణ రాడార్‌లను లక్ష్యంగా చేసుకుని లాహోర్‌లో డిఫెన్స్ వ్యవస్థను ధ్వంసం చేసింది.

## ఆమెపై చర్య తీసుకోవాలి

ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు.ఆపరేషన్ సింధూర్ పై విద్యా కమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రంగా ఖండించారు. పహల్గాం ఉగ్రదాడి ప్రతిగా ఆ టెర్రరిస్టుల అడ్డాలపై భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు యావత్ ప్రపంచం అభినందిస్తుంటే రాష్ట్రంలోని కొందరు అర్బన్ నక్సలైట్లు వాళ్ల దేశద్రోహ బుద్ధిని బయటపెట్టుకున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విద్యాకమిషన్ సభ్యురాలైన సుజాత చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర ప్రభుత్వం సమర్థిస్తుందా? లేక ఖండిస్తుందా? అని రాజాసింగ్ ప్రశ్నించారు. ఒకవేళ ఆమె వ్యాఖ్యలను దేశద్రోహంగా భావిస్తే వెంటనే సుజాతను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలి. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుందని భావించాల్సి వస్తుంది. టెర్రరిస్టుల ఇంట్లో దూరి కాల్చి చంపుతున్న ఆపరేషన్ సింధూర్ ను ప్రతి భారతీయుడు గర్వంగా ఫీలవుతున్నాడు. 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

## మిస్ వరల్డ్ పోటీలకు అంతా సిద్ధం

ఈ ఏర్పాట్లన్నీ దాదాపు తుదిదశకు చేరుకున్నాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఇప్పటికే 95 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీ దారులు హైదరాబాద్ చేరుకున్నారు. మరికొంత మంది ప్రతినిధులు వివిధ దేశాల నుంచి రానున్న రెండు రోజుల్లో వస్తారని మిస్ వరల్డ్ నిర్వాహకులు తెలిపారు. వీరికి తోడు 28 మంది మిస్ వరల్డ్ సంస్థ నుంచి నిర్వహణ ప్రతినిధులు, 17 మంది సహాయకులు వచ్చారు. గత వారం రోజులుగా వస్తున్నఅతిథులు అందరినీ తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు అనుగుణంగా స్వాగతం పలుకుతూ వారికి బస ఏర్పాట్లను టూరిజం శాఖ కల్పించింది. విదేశీ ప్రతినిధులు బస చేసిన ట్రిడెంట్ హోటల్ దగ్గర పోలీసులు భారీ భద్రత కల్పించారు. వివిధ దేశాలకు చెందిన కంటెస్టెంట్లు విభిన్న కార్యక్రమాలు, తెలంగాణలో ఉన్న చారిత్రక, పర్యాటక ప్రదేశాల సందర్శనలో పాల్గొంటారు. అలాగే బ్రెస్ట్ క్యాన్సర్ నివారణ, మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను కూడా మిస్ వరల్డ్ కంటెస్ట్ లో భాగంగా చేపడుతున్నారు. ఏర్పాట్లపై ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సహా, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఇకపై తెలంగాణ జరూర్ ఆనా (తప్పకుండా తెలంగాణ రండి, పర్యటించండి.) అనే నినాదాన్ని విస్తృతంగా ప్రపంచవ్యాప్తం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇక వివిధ ప్రాంతాల్లో ఈ నెలాఖరు వరకు జరిగే కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని పరిమిత సంఖ్యలో సామాన్యులకూ కల్పించేందుకు వీలుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. టూరిజం వెబ్ సైట్ లో రిజిస్టర్ (https://tourism.telangana.gov.in/eventssingle/missworldevent) చేసుకున్న వారికి ఐదు కేంద్రాల్లో వేయి మందికి చొప్పున మొత్తం ఐదువేల మందికి మిస్ వరల్డ్ పోటీలను వీక్షించే అవకాశం కల్పించాలని భావిస్తున్నారు.

## ఇంకా ఉంది

రాహుల్ గాంధీ, లావు శ్రీకృష్ణ దేవరాయలు, మిథున్ రెడ్డి సహా వివిధ పార్టీల పార్లమెంటరీ పక్ష నేతలు హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య, తదుపరి పరిణామాలు, దేశ భద్రతా చర్యలను రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ ప్రతిపక్షాలకు వివరించారు.ఈ సందర్భంగా రాజనాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ లో పాకిస్తాన్, పీఓకేలో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని వెల్లడించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి చర్యలకైనా సిద్ధం అని స్పష్టంచేశారు.ఈ సమావేశంలో, పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని, సరిహద్దులో పరిస్థితి ఇంకా అలానే ఉందని రక్షణ మంత్రి నాయకులకు తెలియజేసినట్లు వర్గాలు తెలిపాయి. మే 7న పీఓకేపాకిస్తాన్‌లోని పంజాబ్‌లోని 21 లక్ష్యాలపై జరిగిన ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై సైనిక దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు మరణించారని కూడా ఆయన చెప్పారు.ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారని, ఆపరేషన్ సిందూర్ గురించి అందరికీ వివరించారని, అందరు నాయకులు తమ సూచనలను అందించారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు."మనమందరం కలిసి పనిచేస్తున్న సమయంలో నాయకులందరూ పరిణతి ప్రదర్శించారు. ఆపరేషన్ సిందూర్ కోసం అందరూ సాయుధ దళాలను ప్రశంసించారు.. అభినందించారు .. మేము ప్రభుత్వానికి, సాయుధ దళాలకు మద్దతు ఇస్తామని చెప్పారు. మాకు కొన్ని సూచనలు కూడా వచ్చాయి..." అని ఆయన అన్నారు. అఖిలపక్ష సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరన్ రిజిజు మాట్లాడుతూ.. "ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది. అన్ని రాజకీయ పార్టీలు ప్రభుత్వ నిర్ణయంతో ఏకీభవించాయి. ఈ సమయంలో రాజకీయాలకు అతీతంగా దేశం కోసం కేంద్రం నిర్ణయాలకు మద్దతు తెలిపారు. ఉగ్రవాదం అంశంపై అందరూ ఒకే మాట మీద ఉన్నారు. ఉగ్రవాదంపై పోరాడేందుకు దేశం మొత్తం కలిసి ఉందన్నారు.'అన్ని పార్టీల నేతలు రాజకీయాలు చేయకుండా.. దేశాన్ని కాపాడేందుకు, జాతీయ సమగ్రత కోసం దోహదపడాలని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత సైన్యం కేవలం 25 నిమిషాల ఆపరేషన్‌లో పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 21 గుర్తించిన ఉగ్రవాద శిబిరాల్లో 9 టార్గెట్ చేసి పూర్తిగా ధ్వంసం చేసింది. వైమానిక దాడులు, క్షిపణి దాడులతో ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశాం. మరో 12 ఉగ్రవాద శిబిరాలు మిగిలి ఉన్నాయి. త్వరలోనే వాటిపై భారత సైన్యం మరోసారి ఆపరేషన్ సిందూర్ చేపడుతుందని చెప్పారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను తిప్పి కొడుతోందని రాజ్ నాథ్ అన్నారు. మరోవైపు భారత్ సరిహద్దు వెంట భద్రత పెంచింది. పాక్ నుంచి వచ్చే వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు యాంటీ డ్రోన్ సిస్టమ్ యాక్టివేట్ చేశారు.

## భారీ లిక్కర్ స్కామ్

తనపై బురద చల్లేందుకు వ్యూహారచన చేశారు. జగన్ రెడ్డి సాక్షి పేపర్ లో కేశినేని ఇంటర్నేషనల్ లిమిటెడ్ (అమెరికా), కేశినేని గ్లోబల్ ఎంటర్ ప్రైజస్ (దుబాయ్) ఈ రెండు కంపెనీలు ద్వారా డబ్బులు తరలించినట్లు జగన్ తోపాటు ఆయన పాలేరు ఆరోపించారు. అందుకే ఈ రెండు కంపెనీలు ఎవరి పేరు మీద వున్నాయో...ఎక్కడ వున్నాయో తెల్పటంతో పాటు లిక్కర్ స్కామ్ సూత్ర దారులెవ్వరో కనిపెట్టేందుకు సిబిఐ విచారణ కోరుతూ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సిబిఐ లేఖ రాశారు. అంతే కాదు ఎమ్మెల్యే జగన్ రెడ్డి దమ్ము, ధైర్యం వుంటే 24 గంటల్లో సిబిఐ విచారణ కోరుతూ లేఖ రాయాలని సవాల్ విసిరారు. ఇటీవల సోషల్ మీడియా వేదికగా తనకి లిక్కర్ స్కామ్ కి సంబంధం వుందని వచ్చిన ఆరోపణలు ఖండిస్తూ ఎంపి కేశినేని శివనాథ్ గురవారం తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.

# ఆపరేషన్ సింధూర్

## ప్రతీకార చర్య తీర్చుకున్న భారత్

**భారత ఆర్మీ ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా నిర్వహించిన ప్రతీకార చర్యలో పాక్ ఆక్రమిత ఉగ్రవాస్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. మన దేశంపై సీమంత ఉగ్రవాదానికి తెరలేపిన పాకిస్తాన్ గత కొంతకాలంగా ఉగ్రవాద స్థావరాలను పెంచి పోషిస్తున్న పాకిస్థాన్లో స్థావరాన్ని ఏర్పరచుకొని మానవత్వాన్ని మరిచి ప్రవర్తించే దాయాది దేశం ఇంకా ప్రపంచ దేశంలో పేరుపొందింది.**




**జయభేరి, హైదరాబాద్ :**

మొన్నటికి మొన్న కాశ్మీర్ లోయలో దాదాపు 26 మందిని పొట్టను పెట్టుకున్న ఉగ్రవాదులు ఇది మా గెలుపు అని విర్రవీగారు. సమయం కోసం ఆచితూచి వేచి అడుగుపెట్టిన భారత్ అర్ధరాత్రి కీలక పరిణామం చోటుచేసుకుంది. దీనికంటే ముందు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం యుద్ధ వాతావరణం నెలకొంటున్నప్పుడు దేశంలోని ప్రజలు ఏ విధంగా ఉండాలి అనే విషయంపై మాక్ డ్రిల్ నిర్వహించి తెలియజేస్తున్న వేళ ఒక్కసారిగా ఈ దాడులు జరగడంతో భారతదేశం జై భారత్ మాత జిందాబాద్ భారత ఆర్మీ సైన్యం అంటూ నినాదాలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

ముఖ్యంగా భారత్ అర్ధరాత్రి ప్రతీకార చర్యకు పాల్పడడానికి ప్రధాన కారణం పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడికి జవాబును ఇచ్చేందుకే ఆ రోజే భారత్ కట్టుబడి ఉన్నాం కచ్చితంగా సమాధానం చెబుతాం అని శబదం చేసిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా రక్షణ శాఖ స్పందించిన తీరు దేశ సార్వభౌమధికారాన్ని ప్రకటించిందని చెప్పవచ్చు. పెహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదానికి బదులుగానే భారత్ ఇప్పుడు ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూర పేరిట ఆపరేషన్ మొదలుపెట్టిన భారత్ దాదాపు పార్క్ లోని 9 కీలకమైన ఉగ్రవాద స్థావరాలపై భారత్ వాయుసేన లక్ష్యంగా గురి పెట్టింది. తొమ్మిది స్థావరాలలో పాకిస్తాన్లోని నాలుగు ప్రదేశాలు అలాగే పాక్ ఆక్రమిత కాశ్మీర్లో ఐదు స్థావరాలను మొత్తం తొమ్మిది స్థావరాలను భారత వాయుసేన ధ్వంసం చేసింది. ఇందులో ఉగ్రవాద సంస్థలు ప్రధానంగా చెందిన నాలుగు ఉండగా లష్కరే తోయబాకు చెందిన నాలుగు క్యాంపులు రెండు హిజ్ బుల్ ముజాహిద్దీన్ శిబిరాలు ధ్వంసమైనట్టుగా తెలుస్తోంది.

ఆపరేషన్ సింధూర్ మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట 44 నిమిషాలకు ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం దాడి చేయడం ఇందులో ప్రధానంగా ఎయిర్ ఫోర్స్ నేవీ బలగాలు సంయుక్తంగా దాడిని నిర్వహించి మిస్సైల్లతో లక్ష్యాలను సాధించారు... వాస్తవానికి సింధూర్ అనే పేరును మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పెట్టినట్టుగా వార్తల్లో మనం చూస్తున్నాం...

**ఎందుకు భారత ప్రధాని ఆపరేషన్ సింధూర్ అనే పేరును పెట్టారు!?**

**నిజానికి పెహల్గామ్ లో జరిగిన దాడిలో ఉగ్రవాదులు మరి మతం పేరు చెప్పి బొట్టు తుడిపి కాల్చి చంపిన విషాద ఘటన ప్రధానమంత్రిని కలిచి వేయడంతో ప్రతి కార్య చర్య తీసుకోవాలని రక్షణ శాఖతో ప్రధానమంత్రి అనేకసార్లు సమావేశాలు నిర్వహించారు. అందులో భాగంగానే మన ఆడబిడ్డల బొట్టు తుడిపేసిన ఉగ్రవాద పాకిస్తాన్ అంతు చూడడానికి ఆపరేషన్ సింధూర్ అనే పేరు పెట్టినట్టు తెలుస్తోంది. వాస్తవానికి ఆపరేషన్ సింధూర్ ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన పాకులోని పౌరులకు గాని ఎలాంటి హాని తలపెట్టలేదు మన ఇండియన్ ఆర్మీ... కేవలం పాక్ సైనిక సదుపాయాలపై ఎక్కడ దాడు చేయలేదు. కేవలం పాకులో ఉగ్ర మౌలిక సదుపాయాలను మాత్రమే ధ్వంసం చేశాయి. అంటే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్యం అని చరిత్రలో టాప్ టెన్ లో మన దేశం ఉన్న సంగతి ప్రపంచ దేశాలన్నిటికీ తెలుసు కాబట్టి మనలో ఇంక మానవత్వం ఉంది అని యుద్ధ వాతావరణం లోను కూడా మన ఇండియన్ ఆర్మీ మానవత్వాన్ని ప్రకటించింది. మాకు పౌరులకు ఎలాంటి హాని తలపెట్టకుండా కేవలం ఉగ్రవాదులు ఏర్పరచుకున్న స్థావరాలు వాళ్లకు మౌలిక వసతులు అందిస్తున్న సదుపాయాలు ఇలాంటి వాటిపై దాదాపు తొమ్మిది స్థావరాలపై ఇండియన్ ఆర్మీ విరుచుకుపడింది. ఇప్పటికే పాకిస్తాన్లో బలు చేస్తాం తో యుద్ధం చేయలేక చేతులు తీస్తున్న పాకిస్తాన్ ఇంకోవైపు భారత్ దెబ్బకి**



**కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి), తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

**విలవిలలాడిపోతుంది. యుద్ధం గనక వస్తే పాకిస్తాన్ ప్రపంచ దేశాల్లో కనుమరుగైపోతుంది. యుద్ధం అనేది ఇరదేశాలకు నష్టమే కలిగిస్తున్న భారతదేశం యొక్క సార్వభౌమాధికారాన్ని దెబ్బతీస్తే ఉగ్రవాదంతో మహిళలను చూడకుండా బొట్టు తుడిపించి భర్తలను చంపేస్తుంటే భారతదేశం చూస్తూ ఊరుకోదు. బదులుకు బదులు ఇచ్చే తీరుతుంది అని చెప్పడానికి ఆపరేషన్ సింధూర్ చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతుంది.. ఇక ఈ ఆపరేషన్ సింధూ ర్ పై అనేక కేంద్ర మంత్రులు సోషల్ మీడియా వేదికగా ఘాటుగా తమ కామెంట్లను అందిస్తున్నారు... అలాగే దేశంలోని కాశ్మీర్ ప్రాంతంలో ఉన్న ప్రజలు వీధుల్లోకి వచ్చి జై భారత మాత ఇండియన్ ఆర్మీ జిందాబాద్ అనే నినాదాలు ఆకాశాన్ని అంటే లా గర్జిస్తున్నారు...**

**నిజానికి యుద్ధ సమయంలో దేశంలోని ప్రజలు ఎలా మెలగాలి...**

నిజానికి భారతదేశ యుద్ధంలో పోరాడుతున్నప్పుడు భారతదేశంలోని పౌరులందరూ ఇండియన్ ఆర్మీకి సపోర్టుగా నిలవాలి. అంతేకానీ పిచ్చిపిచ్చి కామెంట్లను చేస్తూ ఇండియన్ ఆర్మీ బలాన్ని నీరుగారిచేలాగా మాట్లాడకూడదు. అలా మాట్లాడితే నిజంగా దేశద్రోహమే. ఇండియన్ ఆర్మీ జిందాబాద్ అంటూ ప్రతి ఒక్కరు భారత జాతీయ పతాకాన్ని తమ గుండెల పై పెట్టుకొని ఇండియన్ ఆర్మీకి సపోర్టుగా నిలవాలి. అంతేకానీ నెగిటివ్ గా ఎక్కడ కామెంట్లు చేయకూడదు. ఇదే క్రమంలో ఇండియన్ ఆర్మీ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ వైరల్ గా మారుతుంది.. న్యాయం జరిగింది అని ఎక్స్ లో ఇండియన్ ఆర్మీ పోస్ట్ చేసింది... ఇక ఈ పోస్టును చూసిన భారత పౌరులు భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తున్నారు. ఇంకోవైపు.. జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ అమృత సర్ ధర్మశాల లేహ్ విమానాశ్రయాలు అన్నింటినీ భారత్ మూసివేసింది.

ప్రపంచ దేశాలు సైతం భారత్ వైపు నిలవడంతో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి కావడం ఇంకోవైపు పాకిస్థాన్లో ఏర్పాటు వాదాన్ని కోరుకుంటున్న బలు చేస్తాను దాటికి తట్టుకోలేక ఇప్పటికే పార్కులోనే జనజీవన విధానం పూర్తిగా దెబ్బతింది. ఇంకోవైపు పాకిస్తాన్ మంత్రి మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉగ్రవాద స్థావరాలకు మేము పెంచి పోషిస్తున్నాం అని చెప్పడం పాకిస్తాన్ అసలు స్వరూపం తెలుసుకోవచ్చు. పాకిస్తాన్తో భారతదేశం దశాబ్దాల తరబడి యుద్ధం వాతావరణం నెలకొంటూనే ఉంది. మన దేశంలోని చిన్న పిల్లాడిని అడిగిన మన శత్రుదేశం ఏంటి అంటే పాకిస్తాన్ అని ఆలోచించకుండా చెబుతాడు. అంటే భారత్ పాక్ ఎన్నో ఏండ్ల నుంచి వీటి మధ్య ఎన్నో వైరుధ్యాలు వ్యత్యాసాలు ఉద్రిక్తతలు చోటు చేసుకుంటున్నాయి. అయితే ప్రపంచ దేశాలన్నీ ఘర్షణలు వద్దు అంటూనే ఉగ్రవాదాన్ని సమూలంగా తుడిచి వేయడానికి మేము మా మద్దతును ప్రకటిస్తామని ఇప్పటికి చైనా రష్యా తదితర దేశాలు భారత్ కి మద్దతును తెలుపుతున్నాయి. ఏది ఏమైనా ఉగ్రవాదాన్ని ఏ దేశంలో ఉన్న కూకటి వేళ్లతో పెకిలించి వేయాలి... లేదంటే ఉగ్రవాదాన్ని పెంపొందించిన దేశాలే అదే ఉగ్రవాదంతో కనుమరుగైపోతాయి. ఎంతో కాలంగా భారతదేశం పాకిస్థాన్పై మానవత్వాన్ని చూపుతున్న పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తూ తన వి నాశనాన్ని తనే కోరుకుంది.

## జై హిందూ

## జై భారత్ జై జవాన్



నా పేరు కొమ్ము కొటేష్ S/o యాదయ్య గ్రామం అయిటిపాముల మం. కట్టంగూరు, జిల్లా నల్లగొండ. నేను ఇండియన్ ఆర్మీలో 19 Aug 1998లో జాయిన్ అయినాను. 31 Jan 2017లో రిటైర్మెంట్ అయినాను టోటల్ సర్వీస్ 18.5 నెలలు చేసినాను. నా సర్వీస్ 17 సం"రాలు జమ్మూకాశ్మీర్, పంజాబ్, హిమాచల్, హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలో చేసినాను మిగతా సర్వీస్ సికింద్రాబాద్ లో చేసినాను. డ్యూటీస్ : 1999లో కార్గిల్ వార్ లో పాల్గొన్నాను. OP సురక్ష, OP విజయ్, OP పరాక్రమ, OP రక్షక్ లో పాల్గొన్నాను. రిటైర్మెంట్ అయినాక కూడా నా వంతుగా కరోన టైంలో 2 నెలల పాటు నకిరేకల్ పోలీస్ వారితో పాటు సివిల్ పబ్లిక్ కి కరోన గురించి అవగాహన కల్పిస్తూ పోలీస్ వాళ్ళతో కలిసి డ్యూటీస్ చేసినాను. పోలీస్ కమిషనర్ సజ్జనార్ సార్ ఆధ్వర్యంలో ప్లాస్మా కూడా ఒక కరోన పేషెంట్ కి ఇచ్చినాను. ఇకపోతే ఈ మధ్యన జరిగిన పహ్లగామ దుర్ఘటన చాలా దురదృష్టకరం ఒక మాజీ సైనికుడిగా మనసు కలిచివేస్తుంది. భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పది ఆపరేషన్ సింధుర్. నేను కూడా వింటున్న చాలా మంది చాలా చాలా మాట్లాడుతురు. మన దేశం మన సైనికులు మన ప్రభుత్వం ఏమి చెయ్యడం లేదు అని రక రకాలుగా మాట్లాడుతూరు. కానీ మన ప్రధాని నరేంద్ర మోడీ చాలా అలోచనతో అన్ని దేశాల సపోర్ట్ సమకూర్చుకొని త్రివిధ దళాల అధిపతులకి ఫుల్ పవర్స్ ఇచ్చి ఆపరేషన్ సింధుర్ సక్సెస్ చేసినాడు. భారత ప్రభుత్వం మమ్మల్ని ఆపరేషన్ సింధుర్ లో పాల్గొనాలి అని పిలుపునిస్తే చాలు మేము కూడా ఆపరేషన్ లో పాల్గొనటానికి రెడీగా ఉన్నాం పిట్ నెస్ తో మాతో పాటుగా భారతీయ పౌరులు కూడా ప్రభుత్వం పిలిస్తే ఆపరేషన్ సింధుర్ లో పాల్గొనాలి అని కోరుకుంటున్నాను.

**..మీ కొమ్ము కొటేష్, మాజీ ఆర్మీ.**

## ఎస్400.. మన దేశ భరోసా..!!

ఎస్400 వ్యవస్థ అనేక కీలక భాగాలను కలిగి ఉంటుంది: ఎస్400 వ్యవస్థ ఒకేసారి 36 లక్ష్యాలను ట్రాక్ చేయగలదు అంతేకాదు, వాటిలో 100 కిలోమీటర్ల నుండి 400 కిలోమీటర్ల వరకు వివిధ దూరాల్లో ఉన్న 36 లక్ష్యాలపై ఒకేసారి దాడి చేయగల సామర్థ్యం కలిగి ఉంది. భారతదేశానికి ఎస్400 ఎందుకు అవసరం? భారతదేశం సుదీర్ఘమైన సరిహద్దులను కలిగి ఉంది.ముఖ్యంగా పశ్చిమాన పాకిస్తాన్ , ఉత్తరాన చైనా వంటి పొరుగు దేశాలతో నిరంతరం భద్రతా సవాళ్లను ఎదుర్కొంటోంది. పాకిస్తాన్ ముఖ్యంగా తన వాయుసేన, క్షిపణి సామర్థ్యాలను నిరంతరం పెంచుకుంటోంది.ఎఫ్16 వంటి యుద్ధ విమానాలు,వివిధ రకాల బాలిస్టిక్ క్రూయిజ్ క్షిపణులు భారతదేశ భద్రతకు ముప్పుగా పరిణమిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో, భారతదేశానికి తన కీలకమైన నగరాలు, సైనిక స్థావరాలు,పవర్ ప్లాంట్లు వంటి వ్యూహాత్మక ప్రదేశాలను శత్రువుల వైమానిక దాడుల నుండి, ముఖ్యంగా క్షిపణి దాడుల నుండి రక్షించుకోవడం అత్యవసరం.ఎస్400 వ్యవస్థ ఈ అవసరాన్ని సమర్థవంతంగా తీర్చగలదు.దీని సుదూర పరిధి కారణంగా,శత్రు విమానాలు లేదా క్షిపణులు సరిహద్దుకు చేరుకోకముందే వాటిని అడ్డుకునే అవకాశం భారత్‌కు లభిస్తుంది. 2018లో దాదాపు 5.43 బిలియన్ డాలర్ల వ్యయంతో ఐదు ఎస్400 ట్రయంఫ్ రెజిమెంట్లను కొనుగోలు చేయడానికి భారతదేశం రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇవి పాకిస్తాన్ చైనా సరిహద్దులలో భద్రతను గణనీయంగా పెంచుతున్నాయి.పాకిస్తాన్ తో యుద్ధం నేపథ్యంలో ఎస్400 పాత్ర: పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ పై ప్రతీకార చర్యలకు దిగింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఎస్400 వ్యవస్థ పాత్ర అత్యంత కీలకంగా మారింది.ఇలాంటి దాడిని ఎదుర్కోవడంలో ఎస్400 ఒక అభేద్యమైన గోడలా నిలుస్తుంది.

**వైమానిక ఆధిపత్యం:** ఎస్400 వ్యవస్థ పాకిస్తాన్ వాయుసేన (PAF) విమానాలను సుదూర ప్రాంతంలోనే పసిగట్టి,వాటిని కూల్చివేయగలదు.దీనివల్ల PAF విమానాలు భారత గగనతలంలోకి సులభంగా ప్రవేశించడం అసాధ్యమవుతుంది. ఇది భారత వాయుసేనకు తమ కార్యకలాపాలను మరింత స్వేచ్ఛగా నిర్వహించడానికి అవకాశం కల్పిస్తుంది.

**క్షిపణి నిరోధక సామర్థ్యం:** పాకిస్తాన్ వద్ద షాహీన్,బాబర్ వంటి క్షిపణులు ఉన్నాయి.ఎస్400 వ్యవస్థ బాలిస్టిక్ , క్రూయిజ్ క్షిపణులను సైతం విజయవంతంగా అడ్డుకోగలదు. ఇది భారత నగరాలపై లేదా కీలక సైనిక స్థావరాలపై పాకిస్తాన్ చేసే క్షిపణి దాడుల నుండి గణనీయమైన రక్షణను అందిస్తుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ ప్రయోగించిన క్షిపణులను ఎస్400 వంటి వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయి.

**వ్యూహాత్మక స్థావరాల రక్షణ:** భారతదేశంలోని ముఖ్యమైన సైనిక కేంద్రాలు, ఎయిర్‌బేస్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు,ఇతర వ్యూహాత్మక ప్రదేశాల చుట్టూ ఎస్400 వ్యవస్థలను మోహరించడం వల్ల వాటికి గరిష్ట భద్రత లభిస్తుంది. ఇది యుద్ధ సమయంలో శత్రువుల దాడుల వల్ల కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది.

**నిరోధక శక్తి (Deterrence):** ఎస్400 వంటి శక్తివంతమైన వాయు రక్షణ వ్యవస్థ భారతదేశం వద్ద ఉండటం అనేది పాకిస్తాన్‌కు ఒక స్పష్టమైన హెచ్చరిక. భారతదేశంపై వైమానిక దాడి చేయడం లేదా క్షిపణులను ప్రయోగించడం అంత సులభం కాదని, దానికి తీవ్ర పరిణామాలు ఉంటాయని ఈ వ్యవస్థ తెలియజేస్తుంది.ఇది పాకిస్తాన్ ను కవ్వింపు చర్యలకు పాల్పడకుండా నిరోధించే శక్తిని కలిగి ఉంటుంది.

**బహుళలక్ష్య ఛేదన:** ఎస్400 ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం కలిగి ఉండటం వల్ల, పాకిస్తాన్ భారీ సంఖ్యలో విమానాలు లేదా క్షిపణులతో దాడి చేసినా, వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి భారత్‌కు వీలవుతుంది.

ఎస్400 కేవలం ఒక ఆయుధం కాదు, అది భారతదేశ భద్రతా ప్రతీక, శత్రువుల దాడికి వ్యతిరేకంగా భారత గగనతలంపై అభేద్యమైన కవచం. ఇది ప్రాంతీయ భద్రతా సమతుల్యాన్ని భారతదేశానికి అనుకూలంగా మారుస్తుంది . దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

ప్రభాత జయభేరి


# ఆర్య వైశ్యులు.. సకల గుణ సంపన్నులు

- ఆర్యవైశ్యులది.. ధర్మబద్ధమైన వ్యాపారం
- శ్రీ వాసవి జయంతి ఉత్సవంలో పాల్గొనడం అదృష్టం
- సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, శ్రీనివాస్ గుప్తలకు సంపూర్ణ సహకారం



జయభేరి, గజ్వేల్, మే 08 :

సకల గుణ సంపన్నులు ఆర్యవైశ్యులు కాగా, ధర్మబద్ధమైన వ్యాపారం వారికే సాధ్యమని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, పట్టణ శాఖ అధ్యక్షులు అత్తెల్లి శ్రీనివాస్ గుప్త ప్రమాణ స్వీకార మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్లు రాజమౌళి గుప్త, గాడిపల్లి భాస్కర్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి గంప శ్రీనివాస్ గుప్త, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తడకమడ్ల ఆంజనేయులు గుప్త, మాజీ అధ్యక్షులు కాచం నవీన్ గుప్త, ప్రధాన కార్యదర్శి హరినాథ్ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టమని అన్నారు. పేద ఆర్యవైశ్యుల ఆర్థికాభివృద్ధికి, అలాగే సేవా భావం కలిగిన అధ్యక్షులు శేఖర్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్తలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య యువత, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. విద్యా, వ్యాపార రంగాలతో పాటు రాజకీయ, సామాజిక సేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.

నిష్కల్మషమైన మంచి మనస్తత్వం, సేవాభావం, దాతృత్వం కలిగిన గజ్వేల్ ఆర్యవైశ్యులతో తనకు ఎంతో సాహిత్యం ఉన్నట్లు గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతం, కృషి, పట్టుదలతో ఎవరిపై ఆధారపడకుండా తమ కష్టాన్ని నమ్ముకుంటూ నిజాయితీగా సంపాదించే ఆర్యవైశ్యులు సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నట్లు చెప్పారు. అయితే వారు సంపాదించిన డబ్బులో కొంత దానధర్మాలు, సేవా కార్యక్రమాలు చేసి శ్రీ వాసవి మాత ఆశీస్సులు పొందుతుండగా, తనకు ఆర్యవైశ్యులు మద్దతుగా, అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. నాచగిరి ఆర్యవైశ్య సత్ర నిర్మాణానికి తన సహకారం అందించగా, తనపై ఎప్పుడూ అదే ప్రేమ, మద్దతు ఉండాలని పేర్కొంటూ అనునిత్యం వారి కష్టసుఖాలలో తాను భాగస్వామి కానున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్, మహంకాళి శ్రీనివాస్ గుప్త, కరుణాకర్ రెడ్డి, నర్సింహరెడ్డి, నాచగిరి నిత్యాన్నదాన సత్ర చైర్మన్ కొమురవెల్లి శంకరయ్య గుప్త, ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ధి బిక్షపతి గుప్త తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

జయభేరి, సైదాపూర్ :

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, జనం మెచ్చిన జన నేత గౌరవ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 57వ జన్మదినాన్ని పురస్కరించుకొని సైదాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేపట్టి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, AMC చైర్మన్ దొంత సుధాకర్, PACS చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య, AMC వైస్ చైర్మన్ న్యాదేండ్ల రాజకుమార్, జిల్లా అధికార ప్రతినిధి మ్యాకల రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త మల్లారెడ్డి, పల్నేని రవీందర్ రావు, కూతురు విద్వాన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సాయికుమార్ , ఊస కోయిల రాఘవులు చాడ కొండల్ రెడ్డివివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్, NSUI నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

- విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- మెట్పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్




జయభేరి, మెట్పల్లి :

ప్రతి ఫిర్యాదు పై వేగంగా స్పందించి బాధితులకు తక్షణమే న్యాయం చేసే విధంగా విధి నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు సూచించారు. మెట్పల్లి, కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణంలో 5S అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5S విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాల ను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు.

## భరోసా సెంటర్ ద్వారా బాధిత మహిళలకు రక్షణ, భరోసా..



జయభేరి, జగిత్యాల జిల్లా :

జగిత్యాల జిల్లా కేంద్రంలో బాధిత మహిళలు లేదా బాలికలకు వైద్యం, కౌన్సిలింగ్, అన్ని రకాల సేవలు అందించడంతో పాటు వారికీ పోలీస్ అండగా ఉంటుందనే మనోధైర్యం కల్పించడం కోసం ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ప్రారంభించి సంవత్సర కాలం అవుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు, బాలికలకు న్యాయం జరిగేలా కృషి చేస్తునయె. భరోసా కేంద్రం ద్వారా సమగ్రమైన సహాయాన్ని అందించడానికి మరియు ఆపదకు లోనైన వారికి పోలీస్ స్టేషన్లకు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయడం జరిగింది. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలు మరల ఇటువంటి వాటి బారిన పడకుండా చూడడమే భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళాలకు లేదా బాలికలకు సంబంధించిన కేసు పోలీస్ స్టేషన్ లో నమోదు కాబడిన సమయం నుండి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ.. భరోసా సెంటర్ల గురించి అందరికీ అవగాహన కల్పిస్తున్న భరోసా సెంటర్ సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్పి అశోక్ కుమార్ ఐపీఎస్ అభినందించారు.

## దేవాలయానికి రూ 25 వేల విరాళం అందజేత

జయభేరి, మార్కుక్, మే 08 :

మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామంలో గల పురాతన ఆలయమైన భూనీల సమేత వరదరాజ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో గురువారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి రూ.25 వేల విరాళం ఆలయ పురోహితులు వరదాచార్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ ,మాజీ సర్పంచ్ లక్కాకుల నరేష్, బీఆర్ఎస్ నాయకులు సాయిని మహేష్, సుదాకర్ రెడ్డి, ఇటిక్యాల మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.



## యువతి అదృశ్యం

జయభేరి, హయత్ నగర్ :

పెద్ద అంబర్ పేటకు చెందిన తలారి భాగ్య (21), తండ్రి రాజు, కూలి పని చేసుకుంటూ ఉంటుంది. తేదీ 05 రోజున ఉదయం 10:30 సమయంలో ఇడ్లీ తెచ్చుకుంటాను అని చెప్పి ఇంట్లో నుండి బయటకు వెల్లినది. మరల ఎంతకు ఇంటికి రాలేదు. భాగ్య గురించి తన కుటుంబ సభ్యులు ఎదురుచూసి ఎంతకు తిరిగి రాకపోయేసరికి వారి బంధువుల వద్ద, భాగ్య స్నేహితుల వద్ద వెతికినా కూడా ఎటువంటి ఆచూకీ లభించక పోయేవరకు తలారి భాగ్య తండ్రి రాజు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయనైనది. తలారి రాజుకు ఇద్దరు కూతుళ్లు. తలారి భాగ్య చిన్న కూతురు.

## "ఆపరేషన్ సింధూర్"తో పాక్ హడలిపోతుంది

- ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి
- దేశ ఐక్యత, సమగ్రతలకు ప్రతి ఒక్కరు కట్టుబడాలి
- 28 మందిని పొట్టన పెట్టుకున్న పాక్ ఉగ్రవాదులకు బుద్ధి చెప్పాలి



జయభేరి, గజ్వేల్, మే 08 :

ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ తో దీటుగా జవాబు చెప్పి భారత దేశ ఖ్యాతిని మరింత ఇనుమడింప చేసిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని మహిళల నుదుటి సింధూరాన్ని దూరం చేసిన పాక్ ఉగ్రవాదులపై ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న ప్రతి చర్యను స్వాగతించాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యంగా దేశ సార్వభౌమత్వాన్ని ప్రశ్నించే ప్రతి ఒక్కరికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఐక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ప్రధాని నరేంద్ర మోడీకి మద్దతు పలకాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా పాక్ ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు దేశ రక్షణ దళాలు చేపడుతున్న మెరుపు దాడులు ప్రశంసనీయమని కొనియాడారు. అదును చూసి పాక్ పై దెబ్బ కొట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ఎత్తుగడల ముందు పాక్ సైన్యం, ఉగ్రమూకలు వెనుకడుగు వేయక తప్పలేదని చెప్పారు. అయితే పాకిస్తాన్ ఉగ్ర మూకల్ని తుదముట్టించే వరకు సర్జికల్ స్ట్రైక్స్ కొనసాగించాలని అన్నారు. గంటసేపు భారత్ చేపట్టిన క్షిపణి దాడులతో పాక్ సైన్యం, ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పినట్లయిందని పేర్కొన్నారు. 28 మందిని పొట్టన పెట్టుకున్న పాక్ ఉగ్రవాదులకు తగిన బుద్ధి చెప్పాలని దేశ ప్రజలు ముక్తకంఠంతో నినదిస్తున్నట్లు వివరించారు.

## ప్రజల శ్రేయస్సే మా లక్ష్యం

- మేము మాటలు కాదు.. అభివృద్ధి చేస్తాం.. అభివృద్ధి మా బాధ్యత
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

జయభేరి, హయత్ నగర్ :



మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలో ఎన్నో రోజులుగా కొనసాగుతున్న UGD ట్రంక్ లైన్ పనులను వివిధ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులుతో కలిసి అంజలి రెసిడెన్సీలో కొనసాగుతున్న పనులను GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం అంజలి రెసిడెన్సీలో నుండి వెళ్తున్న ట్రంక్ లైన్ పనులకు ఎలాంటి అడ్డంకులు కలిగించకుండా ముందుకు కొనసాగించాలని, కొనసాగుతున్న పనులలో సరైన లెవెల్స్ పాటిస్తూ పైప్లైన్ వేస్తున్నారని ఎక్కడైనా సమస్య వస్తే ప్రతినిత్యం స్వయంగా తానే పర్యవేక్షణలో ఉంటారని తెలియజేశారు. పక్కన వెంచర్ కు సంబంధించిన డెవలపర్స్ వారితో మీ అందరి ముందే మాట్లాడడం జరిగిందని ఇంకా మిగతా లైన్లోకి సంబంధించిన పైపులైను తప్పకుండా వెంచర్ల నుండి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తానని అన్నారు. ప్రభుత్వ స్థలాన్ని ఎవరు ఆక్రమించేందుకు ప్రయత్నించిన ఉపేక్షించేది లేదని హైడ్రా, సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారుల కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని మళ్లీ ఫిర్యాదు చేసి ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సోమనాథ్, N.రవీందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, మురళి, అమరేందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రామ్ మోహన్ రావు, శ్రీహరి, కృష్ణ మోహన్, గోవర్ధన్ చారి, ఓంకార్ చారి, రామారావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ కరాటే క్యాంప్

జయభేరి, దేవరకొండ :




దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం లో మార్షల్ ఆర్ట్స్ కరాటే సమ్మర్ క్యాంపు ని అధ్యక్షులు NVT సభ్యులతో కలిసి ప్రారంభించినారు. వారు మాట్లాడుతూ.. ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు చాలా అవసరమని అన్నారు.

పిల్లల్ని ప్రోత్సహిస్తూ కరాటే కానీ డాన్స్ కానీ క్రీడలకు గాని అనుమతి ఇచ్చి వాళ్ళని గ్రౌండ్ వరకు తీసుకొచ్చి ఆడిపిస్తున్న తల్లి దండ్రులకి అభినందనలు తెలియజేశారు. క్రీడలతో మానసికంగా శారీరికంగా ఎంతో దృఢంగా ఉంటారని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని, మా చేతనయినంతవరకు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ ప్రారంభత్సవానికి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, రాపోలు నిరంజన్, అన్వర్, నవీన్, డాన్స్ మాస్టర్స్ రాక్ స్టార్ రమేష్, ఏడుకొండలు, అనిల్, K సుజిత్ ,విశ్వనాధ్, మధు, అనిల్, నగేష్ ,లక్ష్మణ్, యాదయ్య ,విష్ణు, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ స్కాంలో ధాత్రి మధుకు రిమాండ్

జయభేరి, విజయవాడ, మే 8:

వైసీపీ హయాంలో జరిగిన ఏపీ గ్రూప్ 1 మెయిన్స్ జవాబు పత్రాల వాల్యుయేషన్ కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పేపర్ల వాల్యువేషన్లో పాల్గొన్న సతీష్ అనే నందిగామకు చెందిన యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. అతడ్ని విజయవాడ స్వర ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ డైరెక్టర్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది.ఆంధ్రప్రదేశ్ గ్రూప్ 1 పరీక్షల అక్రమాల కేసులో సతీష్ ను పోలీసులు ఇటీవల రెండు రోజుల పాటు విచారించారు. విచారణకు వెళ్లి వచ్చిన రెండో రోజు నందిగామకు చెందిన సతీష్ ఆత్మహత్యాయత్నం చేశాడు. సతీష్ ఆత్మహత్యాయత్నం విషయాన్ని బయటకు రాకుండా పోలీసులతో పాటు కుటుంబ సభ్యులు సీక్రెట్‌గా ఉంచారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 అక్రమాల కేసులో వాల్యూవేషన్లో పాల్గొన్న 60 మందిని పోలీసులు విచారించారు. సతీష్ గతంలో నందిగామలో ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేశాడని సమాచారరాష్ట్ర గ్రూప్ 1 మెయిన్స్ ఆన్సర్ షీట్ల మూల్యాంకనంలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకున్నారు. గ్రూప్ 1 స్కామ్ కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ మధుసూదన్ (ధాత్రి మధు) డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు గ్రూప్ 1 మెయిన్స్ వాల్యుయేషన్లో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని గుర్తించారు. కానీ గ్రూప్ 1 మెయిన్స్ పేపర్లు మూల్యాంకనం చేసినట్లుగా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులను తాత్కాలికంగా నియమించినట్లు పోలీసులు చెబుతున్నారుఇంకా చెప్పాలంటే వాల్యుయేషన్ గురించి ఏమాత్రం అవగాహన లేని గృహిణులు, చంటి బిడ్డల తల్లులను పేపర్ల వాల్యుయేషన్ కోసం తాత్కాలికంగా నియమించుకుని నాటకం ఆడటంతో కథ అడ్డం తిరిగిందని అధికారులు తెలిపారు. జవాబు పత్రాలను తాము కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ మేనేజ్‌మెంట్ చెప్పిన విధంగా మార్కులు మాత్రమే వేసినట్లు వాల్యుయేషన్ చేసిన కొందరు విచారణలో ఒప్పుకున్నారని సమాచారం. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10 లోని క్యామ్‌సైన్ ఆఫీసులో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు మధుసూదన్ (ధాత్రి మధు)ను సుదీర్ఘంగా విచారించారు. విచారణ అనంతరం అతడిని అరెస్టు చేసి విజయవాడకు తరలించారు. మరుసటిరోజు విజయకోర్టులో ప్రవేశపెట్టగా రెండు వారాలపాటు రిమాండ్ విధించింది. అనంతరం విజయవాడ జైలుకు మధుసూదన్‌ను తరలించారు.

# గాలి జనార్ధన రెడ్డి ఓవర్.. నెక్ట్స్ ఎవరు...

**జయభేరి, హైదరాబాద్, మే 8:**



ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష పడింది. 15 సంవత్సరాల సుదీర్ఘ విచారణ అనంతరం నాంపల్లి సిబిఐ కోర్టు తుది తీర్పును వెల్లడించింది. జనార్దన్ రెడ్డితో సహా ఐదుగురిని దోషులుగా నిర్ధారించింది. ఏడు సంవత్సరాల పాటు జైలు శిక్ష విధించింది. అయితే పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ.. పోగేసిన సంపదతో పోలిస్తే ఇది చాలా చిన్న శిక్ష. కానీ భారత శిక్షాస్మృతి ప్రకారం ఆయనకు ఏడేళ్లు జైలు శిక్ష పడింది. ఇటీవల సిబిఐ కేసులలో తుది తీర్పు రావడం అరుదు. కానీ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ వస్తున్న గాలి జనార్దన్ రెడ్డికి ఈ స్థాయిలో శిక్ష పడడం అనేది నిజంగా షాకింగ్ ఇచ్చే అంశమే. ముఖ్యంగా ఇది గాలి జనార్దన్ రెడ్డికి సన్నిహితుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డికి షాకింగ్ పరిణామమే. ఇప్పుడు అందరి చూపు జగన్మోహన్ రెడ్డి సిబిఐ కేసులపై పడింది.గాలి జనార్దన్ రెడ్డిపేరుకే కర్ణాటక బిజెపి నేత. ఆయన ఎప్పుడూ ఏపీ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటారు అని ఒక పేరు ఉంది. జగన్మోహన్ రెడ్డిని తన సొంత సోదరిగా చెప్పుకుంటారు. వైయస్ రాజశేఖర్ రెడ్డిని తండ్రిగా భావిస్తారు. అయితే ఓబులాపురం మైనింగ్ కేసులు నమోదైన తరువాత గాలి జనార్దన్ రెడ్డి తనకు ఎవరో తెలియదని జగన్ తప్పించుకున్నారు. అయితే సగటు రాజకీయాలపై అవగాహన ఉన్న ప్రతి ఒక్కరికి వారిద్దరి మధ్య ఉన్న బంధం తెలుసు. ఓబులాపురం మైనింగ్ అనుమతులు ఏ ప్రభుత్వంలో వచ్చాయి అన్న విషయం కూడా అందరికీ విధితమే. జనార్దన్ రెడ్డి తనకు ఎవరు తెలియదు అన్నంత మాత్రాన ప్రజలు నమ్మే స్థితిలో మాత్రం లేరు.వాస్తవానికి 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలవకపోతే..గాలి జనార్దన్ రెడ్డితో కలిసి పొలిటికల్ ప్లాన్ చేసుకున్నట్లు వార్తలు వచ్చాయి. అప్పటికే గాలి బ్రదర్స్ యువజన, శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీని పెట్టారు. తేడా వస్తే గ్రేటర్ రాయలసీమ ఉద్యమం చేసి.. బళ్లారి ని కూడా కలిపి సొంత రాష్ట్రంగా ఏర్పాటు చేయించాలని ప్లాన్ చేశారు. అయితే 2019లో బిజెపి అజేయమైన శక్తిగా మారింది. కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. అందుకే గాలి జనార్దన్ రెడ్డి తన పార్టీని బిజెపిలో విలీనం చేశారు. మళ్లీ పార్టీ పెట్టారు. మరోసారి కూడా బిజెపిలోనే విలీనం చేశారు. అయితే ఇప్పుడు బిజెపిలో ఉన్నా.. గాలి జనార్దన్ రెడ్డికి మాత్రం అక్రమ మైనింగ్ కేసులో శిక్ష పడడం జగన్మోహన్ రెడ్డి లాంటి వారికి ఆందోళన కలిగిస్తోంది 2011లో అక్రమాస్తుల కేసుల్లో అరెస్ట్ అయ్యారు జగన్మోహన్ రెడ్డి. అదే సమయంలో ఓబులాపురం మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డిని కూడా అరెస్టు చేశారు. అత్యంత క్లిష్టమైన కేసుగా సిబిఐ అభివర్ణించింది. వ్యవస్థలను మేనేజ్ చేసుకుని ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా చివరకు గాలి జనార్దన్ రెడ్డికి శిక్ష తప్పలేదు. ఇప్పుడు జగన్మోహన రెడ్డి అక్రమాస్తుల కేసులో అన్ని కళ్ళ ఎదుట కనిపిస్తున్నాయి. పైగా రాజకీయ ప్రత్యర్థులు స్ట్రాంగ్ అయ్యారు. వారికి కేంద్రం అండదండలు ఉన్నాయి. కచ్చితంగా గాలి జనార్దన్ రెడ్డి కేసును పరిగణలోకి తీసుకుంటే మాత్రం.. జగన్మోహన్ రెడ్డికి శిక్ష పడడం ఖాయమని తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## ఎంపీ కలిసిన మండల అధ్యక్షుడు



- శాలువాతో సన్మానం చేస్తున్న ఎంపీ

**జయభేరి, వర్ధల్, మే 08 :**

బీజేపీ వర్గల్ మండల నూతన అధ్యక్షులుగా బోల్లిపల్లీ తిరుపతి రెడ్డి అధిష్టానం జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ నిర్ణయించడం జరిగింది. దీనికి గురువారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మధవనేని రఘునందన్ రావు శాలువాతో సత్కరించి మండలంలో అతీతంగా పని చేయాలని చెప్పడం జరిగింది. పార్టీ బలోపేతనానికి కృషి చేయాలని సూచించారు.

## విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకొండ :**

పట్టణానికి చెందిన చిన్న దర్గా మూటవల్లి సయ్యద్ హష్మాద్ అలీ కుమారుడు అష్రాఫ్ పదో తరగతి పరీక్షల్లో 565 మార్కులు పొందిన సందర్భంగా మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అష్రాఫ్ ను అభినందించారు. ఈ సందర్భంగా శాలువాతో అష్రాఫ్ ని ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేద కుటుంబంలో జన్మించి అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఉన్నత చదువులో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. పేద విద్యార్థులకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రమావత్ రమేష్, ఖాదర్ బాబా, మకాం చంద్రమౌళి, పొట్ట మధు, SK.జమిర్ బాబా, గండురి లక్ష్మణ్, బాబా, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## టోయోటా షో రూంను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్




**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన టోయోటా షో రూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, టోయోటా షో రూం ను ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి, షో రూం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే ని టొయోట కంపెనీ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కోఆప్షన్ సభ్యులు, PACS చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ శివానంద స్వామివారి చేతుల మీదుగా భగవద్గీత పారాయణం



**దేవరకొండ :**

దేవరకొండ మార్కెట్ యార్డ్ దామెర భరతయ్య విజయ స్వగృహమునందు ప్రారంభమైనది. ప్రతినెల ఒకరింట్లో పెట్టుటకు మళ్లీ ప్రారంభమైంది. భగవద్గీత నేర్చుకున్న వాళ్ళు నేర్చుకోవాలనుకునే వాళ్లు ఈ గీత సత్సంగ్ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే గీతా పారాయణంలో ప్రతి ఒక్క హిందూ పాల్గొనాలని స్వామివారు తెలియజేసినారు.

## అమరావతికి చట్టబద్ధత

**జయభేరి, విజయవాడ, మే 8**

పునర్విభజన చట్టంలో విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని స్థానంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు ఏపీ మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుందని 2014 ఏపీ పునర్విభజన చట్టంలో కేంద్రం పేర్కొంది. పదేళ్ల తర్వాత ఏపీ తమ రాజధానిని ఏర్పాటు చేసుకుంటుందని విభజన చట్టంలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే నవ్యాంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత అప్పటి ప్రభుత్వం ఏపీ రాజధానిగా అమరావతిని ప్రకటించి ముందుకు వెళ్లింది. 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానులు తమ విధానమని ముందుకు వెళ్లడంతో 2019 నుంచి 2024 వరకు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కొనసాగింది. అమరావతి ఏకైక రాజధాని విధానంతో 2024 సార్వత్రిక ఎన్నికల్లో గెలిచి ఎన్డీఏ కూటమి ఏపీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఇటీవల ప్రధాని మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి నిర్మాణ పనులను రీలాంచ్ చేసింది. ప్రధాని పర్యటనకు ముందు రాజధాని రైతులు సీఎం చంద్రబాబును కలిసి అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరారు, ఈ అంశంపై కేంద్రంతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఏపీ పునర్విభజన చట్టంలో రాజధానిగా అమరావతి అని పెట్టాలని మంత్రి మండలి కేంద్రాన్ని కోరింది. దీని వలన అమరావతికి చట్టబద్ధత కల్పించినట్టు అవుతుందని కేబినెట్ పేర్కొంది.

# బుధవారం పుట్టిన చిన్నారికి సింధూర పేరు

**జయభేరి, పాట్నా, మే 8:**



బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్.. తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అని పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు.కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో పర్యాటకులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులు జరిపారు. ఈ ఘటనలో 26 మంది మరణించారు. ఈ దారుణం వెనుకు పాకిస్థాన్ హస్తం ఉందనేందుకు బలమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులోభాగంగా సింధు నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది. అలాగే భారత్‌లోని పాకిస్థానీయులంతా దేశం విడిచి వెళ్లాలని ఆదేశించింది. అందుకు గడువు సైతం భారత్ విధించింది.ఈ తరహా నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా.. మరోసారి పహల్గాం తరహా ఉగ్రదాడి ఘటనలు జరగకుండా భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. అందులోభాగంగా మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

## పాతబస్తీలో హైడ్రాకు ఎదురుదెబ్బ



**జయభేరి, హైదరాబాద్, మే 8:**

పాతబస్తీలో హైడ్రా కూల్చివేతలు ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఇలాక అయిన చాంద్రాయణ గుట్టలో హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టింది. అక్బర్ నగర్‌లో ఆక్రమించి నిర్మించుకున్న షాపులను భారీ పోలీసు బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది కూల్చివేస్తున్నారు. అయితే వెనక్కి వెళ్లిపోవాలని, తమ ఏరియా జోలికి రావొద్దని పాతబస్తీ వాసులు, పోలీసులతో వాగ్విదానికి దిగడంతో హైడ్రా కూల్చివేతలకు ఆటంకం తలెత్తింది. నగరంలోని పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని అక్బర్ నగర్ ప్రాంతంలో హైడ్రా సిబ్బంది అక్రమ నిర్మాణాలను కూల్చివేత చర్యలు చేపట్టారు. నగరపాలక అధికారులు, భారీ పోలీసు బందోబస్తుతో హైడ్రా సిబ్బంది అక్బర్ నగర్‌లో అక్రమ నిర్మాణాలు, షాపుల కూల్చివేత చేపట్టింది. ఈ క్రమంలో స్థానికులు హైడ్రా సిబ్బంది పనులను అడ్డుకున్నారు. పోలీసులు వారిని వారించి పక్కకు జరిపే ప్రయత్నం చేయగా.. పోలీసులకు, స్థానికులకు మధ్య నెలకొన్న వాగ్వాదం తోపులాటకు దారితీసింది.కొందరు స్థానికులు ప్రతిఘటిస్తూ హైడ్రా కూల్చివేతలు చేపట్టిన జేసీబీకి ఎదురుగా నిలిచారు. కొందరు జేసీబీ ఎక్కి అడ్డుకునే ప్రయత్నం సైతం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, స్థానికులకు మధ్య వాగ్వాదం మరింత ముదిరి తోపులాట చోటుచేసుకుంది.హైడ్రా చర్యలను వ్యతిరేకిస్తూ AIMIM పార్టీ కార్పొరేటర్లు, నేతలు హైడ్రా, జీహెచ్ఎంసీ, మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అకస్మాత్తుగా వచ్చి కూల్చివేతలు చేపట్టం ఏంటని, ప్రభుత్వం తీరు, హైడ్రాల తీరు సరికాదని ఆందోళనకు దిగారు. కూల్చివేతలు అడ్డుకునే ప్రయత్నం చేయగా ఎంఐఎం కార్పొరేటర్లు, నేతలు, స్థానికులను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు.

## అనాథవృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**జయభేరి, కరీంనగర్ :**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ కొరకు కొట్లాడిన పొన్నం ప్రభాకర్ పుట్టినరోజు సందర్భంగా స్పందన అనాధవృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం గడ్డం శ్రీరాములు అధ్యక్షులు కరీంనగర్ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో స్పందన అనాధ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గడ్డం శ్రీరాములు అధ్యక్షులు మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరుగుతున్న సమయంలో తెలంగాణ బిల్లు సమయంలో పెప్పర్ స్ప్రే జరిగిన విడిచిపెట్టకుండా తెలంగాణ ధ్యేయంగా పని చేసినటువంటి ఏకైక ఎంపీ పొన్నం ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా బీసీ కులగనన తన ఆధ్వర్యంలో అసెంబ్లీలో తీర్మానం చేయించిన వ్యక్తి, మీరు రాబోవు కాలానికి ఇలాంటి పుట్టినరోజు ఎన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతోటి అష్టైశ్వర్యాలతోటి తలదుగాలని మరొక్కసారి తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈకార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు ఎలిగేటి శ్రీనివాస్, సలహాదారులు మోర రాజేశం, ఆడపు మునిందర్, నల్ల శ్రీధర్, బొల్లబత్తిని రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# నోటీసుల పేరుతో కాలయాపన

- సరూర్ నగర్ టౌన్ ప్లానింగ్ లో విచ్చలవిడి అవినీతి
- రాజ్యమేలుతున్న అక్రమార్కులు
- వంత పాడుతున్న అధికారులు
- అక్రమార్కులపై చర్యలు చేపట్టమంటే జడుసుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది

**జయభేరి, ఎల్బీనగర్ :**



అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలంటే జడుసుకుంటున్నారు సరూర్ నగర్ సర్కిల్ అధికారులు. అక్రమార్కులకు నిర్లజ్జగా కొమ్ముకాస్తూ ప్రభుత్వ సొమ్మును అడ్డగోలుగా కొల్లగొడుతూ తమ ఆస్తులు మాత్రం భారీగా పెంచుకుంటూ ప్రభుత్వానికి పెను సవాల్ గ మారారు. ఎన్ని ఫిర్యాదులు వచ్చిన లెక్కచేయకుండా అక్రమార్కులతో లాలూచీ పడుతూ ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తూ నయవంచకుగా మిగిలిపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోమంటే మీనమేషాలు లెక్కిస్తూ రకరకాలుగా విన్యాసాలు చేస్తూ అక్రమార్కుల మోచేతి నీళ్లు తాగుతూ పబ్బం గడుపుకుంటున్నారు సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ విభాగం వారు. చర్యలు తీసుకోలేనప్పుడు ఉద్యోగాలు ఏం వెలగబెడతారని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. వాసవి కాలనీ అక్రమ నిర్మాణం దీనికి ఉదాహరణగా నిలుస్తుంది. స్వయానా ప్రభుత్వ ఉద్యోగి అయినటువంటి వ్యక్తి అక్రమాలకు పాల్పడుతుంటే దాన్ని అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు లో లోపల లాలూచీపడి తమకు రావాల్సింది తీసుకుని ప్రభుత్వాన్ని మాత్రం నష్టపరుస్తూ సొంత జేబులు నింపుకుంటూ విచ్చలవిడి అవినీతికి తెరలేపారు. సిబ్బంది కొరత ఉందంటూ ఒకసారి చెబుతూ నోటీసులు ఇచ్చామని మరోసారి చెబుతూ తమకు రాజకీయ నాయకుల ఓత్తిళ్లు ఉన్నాయని ఇంకొకసారి చెబుతూ మొత్తానికి అక్రమార్కులకు అడ్డదిడ్డంగా కొమ్ము కాయడంలో బిజీ అయిపోయారు. పనిచేయలేని అధికారులు ఉద్యోగానికి రాజీనామా చేయాలని ప్రజలు సూచిస్తున్నారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు పొందుతూ ఆ ప్రజలనే వంచన చేస్తూ సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు సరికొత్త అవినీతికి తెరలేపారు. ఇంతలా అవినీతికి పాల్పడుతూ తమ మనస్సాక్షికి ఏం సమాధానం చెప్పుకుంటారని సామాజికవేత్తలు సూటిగా అడుగుతున్నారు. అవినీతి కొంత మానుకుని కొంతలో కొంతైనా ఉద్యోగ ధర్మం పాటించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు కాలనీ వాసులు. ప్రభుత్వ ఉద్యోగులు అంటే కేవలం లంచాలు తీసుకోవడానికి అన్నట్టు వీరి వ్యవహారం శృతి మించిపోయింది. ఇప్పటికైనా వాసవి కాలనీ యూరో కిడ్స్ పాఠశాల పక్కన ఉన్నటువంటి అక్రమ నిర్మాణాన్ని బుల్డోజర్ తో కూల్చివేయాలని కాలనీవాసులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

# స్పీడు పెంచిన సూపర్ స్టార్ రజనీకాంత్..

## సైలెంట్ మోడ్‌లో మరో స్టార్ హీరో



సూపర్ స్టార్ రజనీకాంత్ స్పీడు పెంచారు. కూలీ సినిమా ప్రమోషన్ స్టార్ట్ చేశారు. కౌంట్‌డౌన్ వీడియోతో ఆడియన్స్‌లో జోష్ నింపారు. తలైవా ఇంత స్పీడుగా ఉంటే అదే డేట్‌కు రిలీజ్ ప్లాన్ చేసుకుంటున్న మరో టాప్ హీరో మాత్రం ఇంకా సైలెంట్ మోడ్‌లోనే ఉన్నారు..? ఎవరా హీరో అనుకుంటున్నారా..?

సూపర్ స్టార్ రజనీకాంత్, క్రేజీ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న లేటెస్ట్ మూవీ కూలీ. లోకేష్ మార్క్ మాస్ యాక్షన్‌కు రజనీ ఇమేజ్, స్టైల్‌ను యాడ్ చేస్తూ రూపొందించిన ఈ సినిమా మీద భారీ అంచనాలు ఉన్నాయి.

అందుకే ప్రతీ విషయంలోనూ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారు దర్శకుడు లోకేష్. ప్రజెంట్ పోస్ట్ ప్రొడక్షన్ స్టేజ్‌లో ఉన్న ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. లియో సినిమా హరిబరిగా రిలీజ్ చేయాల్సి రావటంతో రిజల్ట్ మీద ఎఫెక్ట్ పడింది. అందుకే కూలీ విషయంలో అలాంటి పొరపాటు జరగకుండా మ్యాగ్జిమమ్ టైమ్ తీసుకుంటున్నారు. అన్నీ పర్ఫెక్ట్ అనుకున్న తరువాతే ఈ సినిమాను ఆగస్టు 14న రిలీజ్‌కు ముహూర్తం ఫిక్స్ చేశారు.

అయితే ఆ డేట్‌కు ఆల్రెడీ వార్ 2 టీమ్ కర్చీఫ్ వేసింది. ఆ మధ్య వాయిదా వార్తలు వినిపించినప్పుడు డేట్ మారే ప్రసక్తే లేదని మరోసారి కన్ఫార్మ్ చేసింది కూడా. కూలీ సినిమాలో రజనీకాంత్‌తో పాటు ఆమిర్ ఖాన్, నాగార్జున, ఉపేంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వార్ 2లో ఎన్టీఆర్, హృతిక్ రోషన్ హీరోలుగా కనిపించబోతున్నారు. ఈ రెండు సినిమాలు సేమ్ డేట్‌కు వస్తుండటంతో, సిల్వర్ స్క్రీన్ మీద ఇదే బిగ్ క్లాష్ అంటున్నారు. ఆమిర్, హృతిక్ పోటీ పడుతుండటంతో సౌత్‌లోనే కాదు నార్త్‌లోనూ ఈ క్లాష్ గురించి గట్టిగానే చర్చ జరుగుతోంది. ఇంత హైప్ ఉన్న డేట్ కావటంతో ప్రమోషన్ మీద కూడా ఆడియన్స్ ఇంట్రస్ట్ చూపిస్తున్నారు.

అయితే కూలీ టీమ్ ఇప్పటికే ప్రమోషన్ స్పీడు పెంచింది. ఆల్రెడీ టీజర్, సాంగ్ ప్రోమోలు రిలీజ్ అయ్యాయి, తాజాగా కౌంట్ డౌన్ టీజర్ కూడా వదిలింది యూనిట్. కానీ వార్ 2 నుంచి మాత్రం ఇంత వరకు ఒక్క అప్‌డేట్ కూడా లేదు. కనీసం టైటిల్ పోస్టర్ కూడా రాలేదు. దీంతో తారక్ ఫ్యాన్స్ ఫీల్ అవుతున్నారు. కనీసం ఎన్టీఆర్ బర్త్ డే నుంచైనా ప్రమోషన్ స్టార్ట్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు.



# రిలీజ్ ఆపేసి ఓటీటీలోకి భారీ చిత్రం!

బాలీవుడ్‌లో ఓ చిత్ర మరో రోజులో థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా సంచలన నిర్ణయం తీసుకుంది. ఇప్పుడీ విషయం దేశవ్యాప్తంగా సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. స్త్రీ, స్త్రీ2, ముంజ్యా, ఛావా అంటూ భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాలతో బాలీవుడ్‌ను షేక్ చేస్తోన్న నిర్మాణ సంస్థ మాడొక్ ఫిలింస్. తాజాగా ఈ సంస్థ నుంచి రాజ్ కుమార్ రావు, వామికా గబ్బి హీరోయిన్‌గా హిందీలో రూపొందిన చిత్రం భూల్ చుక్ మాఫ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలకు రెడీ అయింది. ఫుల్ లెంగ్త్ కామెడీ లవ్, ఫ్యామిలీ, జానర్‌లో వస్తోన్న ఈ మూవీ టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే రిలీజై ఓ ఊపు ఊపాయి. తీరా తెల్లారితే థియేటర్లలోకి సినిమా వస్తుందనుకుంటున్న సమయంలో ఉన్నట్టుండి మేకర్స్ సోషల్‌మీడియా వేదికగా ఓ ప్రకటన విడుదల చేసి సినిమాను థియేటర్లలో విడుదల చేయడం లేదంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. ప్రస్తుతం భారత్, పాకిస్తాన్‌ల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు, యుద్ధ వాతావరణం ఉన్న నేపథ్యంలో ప్రజల క్షేమం కాంక్షించి మా మూవీని థియేటర్లకు తీసుకు రాలేక పోతున్నాం మే 16న డైరెక్ట్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో విడుదల చేస్తున్నాం క్షమించండి అంటూ పోస్టు పెట్టారు. మాడొక్ ఫిలింస్ ఉన్నఫలంగా తీసుకున్న ఈనిర్ణయంతో చాలా సినిమాల మేకర్స్ ఇప్పుడు తమ తమ సినిమాల విషయంలో సందిగ్దంలో పడ్డారు.



# మైథలాజికల్ కథలో..

"అడవి పిలిచింది... నేను సమాధానం చెప్పాను' అని అంటున్నారు మిల్కీ బ్యూటీ తమన్నా. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా అరుణభ్ కుమార్, దీపక్ మిశ్రా దర్శకత్వంలో 'వి వన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' అనే మైథలాజికల్ సినిమా తెరకెక్కుతోంది. బాలాజీ మోషన్ పిక్చర్స్, ది వైరల్ ఫీవర్ మోషన్ పిక్చర్స్ సంస్థలు నిర్మిస్తున్నాయి. ఈ సినిమాలో తమన్నా కీలక పాత్ర పోషిస్తున్నట్లు నిర్మాణ సంస్థ వెల్లడిస్తూ, దానికి సంబంధించిన ప్రీ టీజర్‌ను విడుదల చేశారు. రాత్రి వేళ ఎర్రటి చీర ధరించిన తమన్నా కారు దిగి అడవిలోకి వెళ్లి, అక్కడ ఓ దీపం వెలిగించడం, అక్కడ ఏదో దృశ్యాన్ని చూసి కళ్లు పెద్దవి చేయడం వంటి విజువల్స్ ఈ వీడియోలో కనిపించాయి. “అడవి పిలిచింది. నేను సమాధానం చెప్పాను. ‘వ్యాన్’లో భాగం కావడం థ్రిల్లింగ్‌గా ఉంది” అంటూ సోషల్ మీడియిలో పేర్కొన్నారు తమన్నా. వచ్చే ఏడాది ఈ సినిమా విడుదల కానుంది.

# ఈ రీ రిలీజ్ శ్రీదేవికి అంకితం..

## జగదేక వీరుడు అతిలోక సుందరి గురించి మెగాస్టార్ చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి, అందాల తార శ్రీదేవి జంటగా దర్శకేంద్రులు కె. రాఘవేంద్రరావు బి.ఏ తెరకెక్కించిన చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి'. ఈ సినిమాను వైజయంతీ మూవీస్ బ్యానర్ మీద అశ్వనీదత్ తెరకెక్కించి ప్రభంజనం సృష్టించారు. ఈ ఎవర్ గ్రీన్ క్లాసిక్ హిట్ చిత్రం విడుదలై 35 ఏళ్లు అవుతున్న సందర్భంగా మే 9న మళ్లీ విడుదల చేయబోతోన్నారు. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' రీ రిలీజ్ సందర్భంగా చిరంజీవి, అశ్వనీదత్, కె. రాఘవేంద్రరావు నాటి విషయాల్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. ''జగదేక వీరుడు అతిలోక సుందరి' రిలీజ్ అయి అప్పుడే 35 ఏళ్లు అవుతోందా? అని అనిపిస్తోంది. ఆ మూవీ రోజులు, షూటింగ్‌లో జరిగిన విషయాల్ని గుర్తు చేసుకుంటూ ఉంటుంటే ఇప్పుడిప్పుడే జరిగినట్టు అనిపిస్తుంది. శ్రీదేవితో అంతకు ముందు ఓ రెండు చిత్రాల్లో నటించాను. కానీ 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఫస్ట్ సినిమా అన్నంతగా జనాలు ఫిక్స్ అయిపోయారు. ఆ టైంలో రాఘవేంద్ర రావు సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. ఇక ఈ మూవీ అనుకుంటున్న టైంలో చాలా మంది ఆయన వద్దు అని సలహాలు ఇస్తూ వచ్చారు. కానీ నేను, దత్ మాత్రం చేస్తే చేయాలి లేదంటే అసలు ఈ సినిమానే వద్దు అని అనుకున్నాం. సినిమా రిజల్ట్‌ను పట్టి మనిషి టాలెంట్‌ను అంచనా వేయొద్దు. ఓ టెక్నీషియన్‌గా రాఘవేంద్రరావు ఎప్పుడూ ఫ్లాప్ అవ్వలేదు. ఈ మూవీ కోసం రాఘవేంద్రరావు ప్రాణం పెట్టారు. అందరి ఇన్ పుట్స్ తీసుకుని ఈ చిత్రాన్ని చెక్కారు. ఈ మూవీ కోసం 27 మంది రైటర్స్ పని చేశారు. నేను కూడా ఈ మూవీ కోసం రైటింగ్ డిపార్ట్మెంట్‌లో 35 రోజులు పని చేశాను. ఇళయారాజా గారు ఈ సినిమా కోసం ప్రతీ పాట మూడు, నాలుగు గంటల్లో కంపోజ్ చేసేశారు.

'అమ్మనీ తీయని దెబ్బ' అనే పాట ఉదయం స్టార్ట్ చేస్తే మధ్యాహ్నాంకి కంప్లీట్ అయిపోయింది. ఈ పాటను ఒకటిన్నర రోజుల్లోనే షూట్ చేసేశాం. అసలు ఈ కథను కొన్ని రోజులు మానస సరోవరం కాకుండా చంద్రమండల మీద అని అనుకున్నాం. కానీ చివరకు మానస సరోవరం అయితే కాస్త నమ్మశక్యంగా ఉంటుందని అంతా ఫిక్స్ అయ్యాం. ఆ మానస సరోవరాన్ని విజయ వాహినీ స్టూడియోలో రాఘవేంద్ర రావు అద్భుతంగా క్రియేట్ చేశారు. ఈ రీ రిలీజ్‌లో శ్రీదేవీ గారిని చాలా మిస్ అవుతున్నాం. ఈ రీ రిలీజ్ ఆమెకు అంకితం. 'దినక్కుతా' అనే పాటను చివరగా షూట్ చేశాం. ఆ టైంలో నాకు తీవ్ర జ్వరం వచ్చింది. నిలబడే ఓపిక లేకపోయినా, రిహర్సల్స్ చేసే శక్తి లేకపోయినా ఎలాగోలా షూట్ చేశాం. గుమ్మడి కాయ కొట్టేశారు అని తెలియడంతో ఇక నేను కూలిపోయా. వెంటనే నన్ను విజయ హాస్పిటల్లో చేర్చారు. రెండ్రోజుల తరువాత స్పృహలోకి వచ్చాను. అప్పుడు నాకు మలేరియా అని తెలిసింది. మంచి రిలీజ్ డేట్‌ను మిస్ అవ్వొద్దని, సినిమాకి, నిర్మాతకి, నాకు చాలా నష్టం కలుగుతుందని కష్టమైనా సరే ఎలాగోలా షూటింగ్ చేసేశాను. ప్రొడ్యూసర్లను ఎలా గౌరవించాలనేది ఎన్టీ రామా రావు నుంచి నేర్చుకున్నాను. నేను దర్శక, నిర్మాతల్ని అమ్మా నాన్నల్లా గౌరవిస్తాను. విన్సెంట్ ఈ చిత్రాన్ని ఓ విజువల్ వండర్‌గా మలిచారు. భూలోకం నుంచి ఇంద్రలోకంలోకి వెళ్లేటప్పుడు గుడిసె తెరుచుకునే సీన్‌ను ఉదయం స్టార్ట్ చేసి సాయంత్రం వరకు ఫినిష్ చేశారు. ఇప్పుడు ఆ షాట్ తీయాలంటే ఎన్ని కోట్లు ఖర్చు అవుతాయో. ఆ టైంలోనే ఆయన వండర్స్ చేశారు.

ఇక ఈ చిత్రం కోసం ప్రభుదేవా చేసిన 'అబ్బనీ తీయని దెబ్బ' అనే పాట ఎవర్ గ్రీన్‌గా నిలిచింది. సుందరం మాస్టార్ భయపడుతున్నా కూడా ప్రభు దేవాని నేను తీసుకుని వెళ్లి పాటలు ఇచ్చేవాడిని. 16 ఏళ్ల వయసులోనే ప్రభుదేవాకి ఉన్న టాలెంట్ ఏంటో నాకు అర్థమైంది. అందుకే నేను ప్రత్యేకంగా ప్రభుదేవాకి పాటలు ఇస్తుండేవాడిని. ఎంతో శక్తి ఉన్న ఆ రింగుని చేప మింగిన తరువాత ఏం జరిగింది? అనే పాయింట్‌ను అప్పుడే ఎండ్ కార్డులో వేసి ఉంటే సీక్వెల్ ఎప్పుడో వచ్చేది. ఈ సినిమాకి ఇప్పుడు సీక్వెల్ తీస్తే అందులో రామ్ చరణ్, జాన్వీ కపూర్ నటించాలని ఉంది. ఇక ఆ మూవీని రాఘవేంద్రరావు పర్యవేక్షణలో నాగ్ అశ్విన్ తీస్తే న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాను. అశ్వనీదత్ గారి పిల్లలు ఎలాగూ ఈ సీక్వెల్‌ను నిర్మిస్తారు (నవ్వుతూ). ఇప్పటి తరం ఆ మూవీని థియేటర్‌లో ఎక్స్‌పీరియెన్స్ చేసి ఉండరు. ఇప్పటి తరం ఈ రీ రిలీజ్‌ను చూడండి. మీ ఫ్యామిలీని తీసుకుని వెళ్లి సినిమాను చూడండి అందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com